

పోరాటం చేయకపోయినా.. రిస్క్ తీసుకోకపోయినా..
అక్కడే సగం అసక్తి కోల్పోతాం

- సుభాష్ చంద్రబోస్

# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 68 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (14-11-2021) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


# టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగులకు అండగా ఉంటాం

### జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**అమరావతి, (జనస్వరం) :** తీవ్ర ఆందోళనలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కాంట్రాక్ట్ ఉద్యోగుల సహేతుకమైన డిమాండ్లను వైసీపీ ప్రభుత్వం పరిష్కరించాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2010లో టీటీడీ నాలుగు వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను సొసైటీలుగా ఏర్పాటు చేసుకోవాలని సూచించిందన్నారు. ఆ విధంగా సొసైటీలు ఏర్పాటయ్యాయని తెలియజేసారు. మరి కొత్తగా ఇప్పుడు కార్పోరేషన్ ఎందుకు? అని ప్రశ్నించారు. ఉన్న వ్యవస్థలను మార్చే సమయంలో అత్యంత జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందన్నారు. కానీ ఈ అంశంలో వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించి ఘోర వైఫల్యం చెందిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే కాక వారి జీవితాలలో అల్లకల్లోలం సృష్టించిందని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొనే పలు నిర్ణయాలు ప్రజలను ఇబ్బందులకి గురిచేస్తున్నాయని ఆయన అన్నారు. ఉదాహరణలు చెప్పుకొంటే.. ఇసుక పాలసీ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలు. ఆ రీతిలోనే 73 సంఘాలను రద్దు చేసి కార్పోరేషన్‌గా మార్చడం.. ఉద్యోగులను రోడ్డు మీదకు ఈడ్చే దారుణమైన చర్యలు అని అన్నారు. దీనిని పొమ్మనకుండా పొగపెట్టడం లాంటి నిర్ణయంగా భావించాలని కోరారు. ఒకే పని చేస్తున్న రెగ్యులర్ కార్మికులకు కానీ, టెంపరరీ కార్మికులకు కానీ ఒకే వేతనం చెల్లించాలన్న జస్టిస్ జె.ఎస్.ఖేహార్ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టు 2016లో వెలువరించిన తీర్పును పూర్తిగా విస్మరించారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఈ తీర్పును ఉల్లంఘించిందన్నారు. కార్పోరేషన్‌లో చేరని ఉద్యోగులను.. మీరు మీ ఉద్యోగాన్ని కోల్పోవాల్సి వస్తుందని బెదిరిస్తున్నారన్నారు. వారిని కార్పోరేషన్‌లో చేరాలని బలవంతపెట్టడం శ్రామిక చట్టాలను ఉల్లంఘించడం కాదా? సామాన్యుడి మదిలో ఉదయిస్తున్న ప్రశ్నలు ఇవే. కొత్తగా కార్పోరేషన్ ఏర్పాటు చేయడం.. నిధులు దారి మళ్లించేందుకేనా? బోర్డును నియమించే హక్కు ఎవరికుంది? ఈ ప్రక్రియలో పారదర్శకత ఉందా? అని ప్రశ్నించారు. వైసీపీ ఆధ్వర్యంలో నడిచే టీటీడీ బోర్డు లక్షల సంఖ్యలో వచ్చే భక్తులకు సేవలందించే తిరుమల ఆలయంలో నిత్య కైంకర్యాలలో భాగస్వామ్యులైన 73 సొసైటీలలో ఉన్న నాలుగు వేల మంది ఉద్యోగులను ఒప్పించ లేకపోయిందా? అని అన్నారు. నాలుగు వేల మంది ఉద్యోగులకు మద్దతు కల్పించాలన్న ఉద్దేశ్యం లేని వైసీపీ, వారికి పాదయాత్రలో

మిగతా 2లో...

ఎయిడెడ్ విద్యా సంస్థల ఆందోళనను శాంతిభద్రతల

# సమస్యగా మారుస్తారా..?

### జనసేన పార్టీ పీఏసీ చైర్మెన్ నాదెండ్ల మనోహర్



**అమరావతి, (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వమే సమస్యకు బీజం వేసి.. దాన్ని శాంతి భద్రతల సమస్యగా మారుస్తున్న తీరును ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. సజావుగా సాగుతున్న ఎయిడెడ్ విద్యా సంస్థల విషయంలో విద్యార్థుల్లో ఆందోళన నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, తల్లితండ్రులు రోడ్ల మీదకు వచ్చి ఎయిడెడ్ స్కూల్స్, కాలేజీలు మూసివేయవద్దని డిమాండ్ చేస్తూనే ఉన్నారని అన్నారు. అనంతపురంలో దశాబ్దాల చరిత్ర ఉన్న %బూదీచీ% కాలేజీను ఎయిడెడ్ గానే కొనసాగించాలని విద్యార్థులు చేస్తున్న ఆందోళనను పోలీసుల ద్వారా ఆపాలని చూడటం అప్రజాస్వామికమన్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీలు ఝుళిపించి భయభ్రాంతులకు గురి చేయడాన్ని జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నామన్నారు. ఒక విద్యార్థిని తలకు బలమైన గాయమైందంటే ఆ కళాశాల ప్రాంగణంలో ఎలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయో అర్థం అవుతోందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదనను పరిగణనలోకి తీసుకోకుండా ఈ అంశాన్ని ఒక శాంతి భద్రతల సమస్యగా మార్చాలనుకోవద్దని ఆయన అన్నారు. ఎందరో దాతలు విద్యాభివృద్ధి కోసం ఆస్తులు దానం

మిగతా 2లో...


ఎయిడెడ్ విద్యాసంస్థలపై ఇచ్చిన జీవోలు రద్దు చేయాలి 2లో

మృతుడి కుటుంబానికి న్యాయం చేయమంటే కేసులుపెడతారా? 3లో

ఎయిడెడ్ విద్యా వ్యవస్థను కొనసాగించాలి 4లో

"విద్యార్థులపై లాఠీ ఛార్జ్' విషయంలో ప్రభుత్వం జ్యూడిషియల్ విచారణ జరిపించాలి 5లో


## పెట్రోలు, డీజిల్ ధరలపై ఎందుకు స్పందించదు..?

### ఆత్మకూరు జనసేనపార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్




**ఆత్మకూరు, (జనస్వరం) :** పెట్రోల్,డీజిల్ ధరలకు సంబంధించిన విషయమై ఆత్మకూరు జనసేనపార్టీ కార్యాలయంలో, నియోజకవర్గ జనసేన నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ పెట్రోలు, డీజిల్ ధరల విషయంలో ప్రజలు పడుతున్న బాధలను గుర్తించిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 10లు తగ్గించిన విషయం మనకందరికీ తెలిసిందే.

మిగతా 2లో...

## ఆడపిల్లలకు రక్షణ ఇవ్వలేని ఈ ప్రభుత్వం ఎందుకు..?

### జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి




శ్రీకాకుళం, (జనస్వరం) : శ్రీకాకుళం జిల్లా, వీరఘట్టాం మండలం, నడుకూరులో 12ఏళ్ల బాలికపై వాలంటీర్ చేసిన లైంగిక దాడి గురించి తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి ఆ బాలిక కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి మీకు అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. యశస్వి మాట్లాడుతూ 12ఏళ్ల

మిగతా 2లో...

## విద్యార్థులపై లాఠీ ఛార్జి చేయడం సరికాదు

### జనసేన నాయకులు సాయిబాబా



**అరకు, (జనస్వరం) :** అనంతపురం జిల్లాలో విద్యార్థుల, విద్యార్థినులు వారి సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన చేపడుతుంటే, వారిపై పోలీసులు లాఠీఛార్జి చేయడం దారుణమని, దీనికై జనసేన పార్టీ విశాఖ మన్యం నుంచి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. అనంతపురంలో ఎస్ఎస్‌బీఎన్ ఎయిడెడ్ కళాశాల దగ్గర విద్యార్థుల విద్యార్థినులపై అమానుషంగా విచక్షణారయితంగా కొడుతూనే, లాఠీఛార్జి చేస్తూ మహిళ పోలీస్ లేకుండానే మహిళలపై దాడులు చేయించడం రాష్ట్ర ప్రభుత్వం అహంకారానికి ఇది నిదర్శనమని, ఇటువంటి ధోరణి

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగులకు అండగా ఉంటాం

ఎందుకు హామీ లు ఇచ్చిందని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ ఉద్యో గులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు.

## ఎయిడెడ్ విద్యా సంస్థల ఆందోళనను శాంతిభద్రతల సమస్యగా మారుస్తారా..?

చేసి పేదలకు విద్యను చేరువ చేశారు. సీఎం జగన్ రెడ్డి అనాలోచిత చర్యల వల్ల ఎంతో చరిత్ర ఉన్న పాఠశాలలు, కాలేజీలు విద్యార్థులకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

## పెట్రోలు, డీజిల్ ధరలపై ఎందుకు స్పందించదు..?

కేంద్ర ప్రభుత్వం అనుసరించిన బాటనే అనుసరిస్తూ, అస్సాం, త్రిపుర, కర్ణాటక, మణిపూర్, గుజరాత్, గోవా తదితర రాష్ట్రాలు ఏడు రూపాయల వంతున ఒరిస్సా మూడు రూపాయల వంతున తమ రాష్ట్ర ప్రభుత్వ వాటాగా తగ్గించారు. ప్రజ లపై పడుతున్న భారాన్ని గుర్తించి ఇన్ని రాష్ట్ర ప్రభుత్వాలు స్పందిం చినప్పటికీ, మన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం ఎంతో శోచనీయం. అంతే కాకుండా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రప్రభుత్వం రోడ్డు సెస్ పేరుతో సుమారు ఐదు వందల కోట్ల రూపాయలు భారా న్ని ప్రజలపై మోపారు. ఇప్పటికైనా మిగిలిన రాష్ట్రాల బాటలోనే, మన రాష్ట్రం కూడా పెట్రోలు, డీజిల్ పై పన్నులు తగ్గిస్తూ, ప్రజలకు ఊరటనిచ్చే నిర్ణయం తీసుకోవాలని, జనసేనపార్టీ డిమాండ్ చేస్తు ంది. లేనిపక్షంలో పెట్రోలు, డీజిల్ పై రాష్ట్ర ప్రభుత్వం పన్ను తగ్గించే వరకు ప్రజల పక్షాన జనసేన పార్టీ పోరాటం చేస్తుందని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు రక్షణ ఇవ్వలేని ఈ ప్రభుత్వం ఎందుకు..?

బాలికపై వాలంటీర్ చేసిన లైంగిక దాడి చిత్తకార్తి కుక్క కంటే హీన మని మండిపడ్డారు. వైసీపీ ప్రజల దేవాలయంలా భావించే సచివాల యంలోనే ఆడబిడ్డను చెడబరిచిన ఘటనకు నిరసనగా వాలంటీర్ వ్యవస్థ డౌన్ డౌన్ అంటూ జనసేన నాయకులతో కలిసి కొవ్వుతులతో నిరసన తెలిపారు. ఆడబిడ్డలకు మానంకన్నా ప్రాణం గొప్పది కాదని, తక్షణమే ఈ ఆడబిడ్డకు కోటిరూపాయల రిలీఫ్ ఫండ్ ఇవ్వాలని, ఇప్ప టినుండి మొత్తం చదువుతోపాటు భవిష్యత్‌లో ఉద్యోగం కల్పించాలని పాలవలస యశస్వి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీ ఛార్జి చేయడం సరికాదు

తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వ తీరును మార్చుకోవాలని, లేని ఎడల రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు వచ్చాయని ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు సాయిబాబా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట 'జనంలోకి జనసేన'



**సూళ్లూరుపేట, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవ న్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీ గ్రామ పర్యటనలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గం దొరవరి సత్రం మండలంలోనీ చవటకండ్రిగ, పూల తోట, ఎక్కొల్లు గ్రామాలలో పర్యటించి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రోడ్లు, డ్రైనేజీ కాలవలు, నేరుగా వారి ఇంటికి వెళ్లి తెలుసుకున్నారు. ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి గ్రామంలోని సమస్యలను పరిష్కారం జరిగే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు దువ్వూరు సనత్ కుమార్, యోగేష్, వెంకయ్య, సుబ్రహ్మణ్యం, ముని రాజా, తరుణ్ పాల్గొన్నారు.

# వలసలు వెళ్ళడానికి సంసిద్ధం అవ్వరా ఆంధ్రుడా!!



## ఎడిటోరియల్

ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అనగానే గుర్తొచ్చేది బండరాళ్ల వంటి ప్రజల మనస్తత్వా లు, ఏడు దశాబ్దాలుగా కొన్ని కుటుంబాల పల్లకీలు మోసి మోసి ఇక్కడి ప్రజల భుజాలు తాళలేకున్నాయి. ఎన్నిసార్లు మోసపోయినా కులం, మతం, డబ్బుకి బానిసలై వారి గుండెల నిండా అక్రమార్కులు అవినీతిపరులకు గుడు లు కట్టి ఆరాధిస్తున్నారు. ఇపుడు ఇదే వారి పాలిట శాపంగా మారిందా అనిపిస్తుంది.. ఎప్పుడూ లేని విధంగా తీవ్రమైన కరువు ఆంధ్ర రాష్ట్రంలో రక్కసిలా విరుచుకుపడుతుంది.. రైతు దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వాల అండ కరువై వలసలు పోవటానికి సిద్ధపడుతు న్నారు.. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర పోవడం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి, ఖజానా ఖాళీ అనే కన్నా అప్పులలో ఉంది అన డం సబబేమో.. నాయకులకు దోచుకుని తిన నీకే సరిపోని ఖజానా రైతులకు అండగా ఉం టుందనుకోవడం అత్యాశే అనుకోవాలి.. మూడు రాజధానులు కడతాం అని డాంబీకాలు పలికిన ప్రభుత్వం పేద రైతుల పట్ల చిన్న చూపు చూస్తోంది%% మా సీమ బిడ్డ రాజన్న వారసుడు రాజన్న రాజ్యం తెస్తాడని ఆశించిన రైతులు ఇపుడు తమ కరువు తామే కొని తెచు కున్నామని ఉసూరుమంటున్నారు.. వేల కోట్ల వ్యవసాయ బడ్జెట్ ఎటుపోతుందో తెలిక మేధా వులు సైతం నివ్వెరపోతున్నారు. ఎన్ని ప్రభుత్వా లు మారినా రైతుల పరిస్థితి మాత్రం ఎప్పటి లానే తీవ్ర కరువులో ఉండటం శోచనీయం. దీనికి కారణం ప్రజల ఆలోచనా విధానం, నాయకుల మోసపూరిత వాగ్దానాలనే చెప్పాలి.

పచ్చటి నేలలో బంగారాన్ని పండి చే రైతన్న నేడు ఇలా ఏ నగరానికో వలస పోయి ఇటుకలు మోస్తూ, సున్నం కొడుతూ, నెత్తిన బుట్టనెత్తి పళ్ళు అమ్ముకుంటూ బతకా ల్సిందేనా.. కొన్ని వేల మంది వలసలు పోతున్నా మిగిలిన ప్రజల ఆలోచనా విధానం మారదా.. పోనీ నేటి యువతరం అయినా మెలుకుంటుందా లేదా అదే కులం, మతం, ప్రాంతం అనే స్వార్థంతో రాష్ట్ర అభివృద్ధిని మరి ంత వెనక్కి నెట్టుకుంటుందా%% అనేది కాల మే సమాధానం చెప్పాలి%% ఏది ఏమైనా అందరికీ అన్నం పెట్టే రైతన్నకు ఈ దుస్థితి పట్టడం అపశకునమనే చెప్పాలి.

రాయలసీమ నుంచి నాయకులు ఎదిగారే తప్ప, ప్రజల భవిష్యత్తు కాదు. ప్రాంత అభివృద్ధి ఏమాత్రం కాదు. అలాగే ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఒరిస్సాకు పెరిగాయే తప్ప, నాయకుల వంశపారపర్యం మాత్రం అంత కంతకూ పెరుగుతోంది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పినట్లు ప్రాంతాలు వెనకబడలేదు. ఆ ప్రాంత నాయకులు వెనక్కి నెట్టేశారు.

-Written By
@Battingbaba360d (Twitter)

# ఎయిడెడ్ విద్యాసంస్థలపై ఇచ్చిన జీవోలు రద్దు చేయాలి

### జనసేన అధినేత పవన్ కల్యాణ్

**అమరావతి, (జనస్వరం) :** ఎయిడెడ్ విద్యాసంస్థల విషయంలో ప్రభు త్వం ఇచ్చిన నాలుగు జీవోలను రద్దు చేస్తేనే విద్యార్థులు, వారి తల్లితం డ్రులు చేస్తున్న ఆందోళనకు ఫలితం ఉంటుందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. వారు చేస్తున్న డిమాండ్ లో స్పష్టత ఉందని, తమ బిడ్డలు చదువుతున్న విద్యా సంస్థలను ఎప్పటిలాగే కొనసాగిం చాలని, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా ఆ విద్యా సంస్థలు నిర్వహణ సాగేలా చూడాలని తల్లితండ్రులు కోరుతున్నారని తెలిపారు. అనంతపురం, విజ యవాడ, కాకినాడ, విశాఖపట్నం.. ఇలా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో విద్యార్థులు రోడ్డు మీదకు వచ్చి ప్రభుత్వ నిర్ణయం వల్ల తాము చదివే కాలేజీలు, స్కూళ్ళు ప్రైవేట్ విధానంలోకి వెళ్లే ఫీజులు భరించలేమని చెబుతూనే ఉన్నారని ఆయన అన్నారు. కన్నవారు, విద్యార్థులు ఆందోళన కు తలొగ్గినట్లు కనిపించిన ప్రభుత్వం – మెమో ద్వారా ఎయిడెడ్ విద్యాసంస్థలకు ఆప్షన్లు ఇచ్చామని ప్రకటన చేసినా అందులో మతలబులే కనిపిస్తున్నాయని తెలియజేశారు. ఆప్షన్ల పేరుతో విద్యార్థులను, తల్లితం డ్రులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎయిడెడ్ విద్యాసంస్థల నిర్వాహకులకు ఇచ్చిన వాటిలో మొదటి రెండింటినీ బలంగా ప్రభుత్వం చెబుతోందంటే కచ్చితంగా ప్రభుత్వం నాలుగు జీవోల ద్వారా తీసుకున్న నిర్ణయానికే కట్టుబడి ఉంది అని అర్థమవుతోందన్నారు. నాలుగు మార్గా లు చెప్పాం.. విద్యాసంస్థల నిర్వాహకులు ఏదోఒకటి ఎంచుకొంటా రంటూ విద్యా శాఖ తన బాధ్యతను తప్పించుకోకూడదని తెలిపారు. ఎప్పటిలాగే ఎయిడెడ్ విద్యా సంస్థలు కొనసాగాలంటే జీవో 42, జీవో 50, జీవో 51, జీవో 19లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశా రు. 1982నాటి విద్యాహక్కు చట్టాన్నికి విరుద్ధంగా ఉన్న ఈ జీవోలను రద్దు చేయడంతో పాటు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కొనసాగించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఆందోళనలు తాత్కాలికంగా సద్దుమణిగేలా చేసేందుకు మెమోల రూపంలో ప్రకటనలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. విద్యార్థులకు అన్యాయమే జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## రైతుల పాదయాత్రలో లాఠీ ఛార్జ్ అప్రజాస్వామికం

### జనసేనపార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**అమరావతి, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన అమరావతి రైతులు చేపట్టిన పాద యాత్రకు సంఘీభావం తెలియచేసేందుకు వచ్చిన వారిపై ప్రకాశం జిల్లాలో పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం దురదృష్టకరమని జన సేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. మద్దతు చెప్పడం, సంఘీభావం తెలియచేయడం ప్రజా స్వామ్యంలో భాగమే. అదేమీ నేరం కాదు. రైతులు చేపట్టిన కార్యక్రమానికి సంఘీభావాన్ని చెప్పేవారిని అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య. పలువురికి గాయాలయ్యాయని, ఓ రైతుకు చేయి విరిగిందని సమాచారం అందించినట్లు తెలిపారు. వీరికి అవసరమైన వైద్యం అందించే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ఈ యాత్ర వార్తల కోసం వెళ్ళిన పాత్రికేయులను సైతం పోలీసులు నియంత్రిస్తుండటం మీడియా సిబ్బంది విధులకు ఆటంకం కలిగించడమేనని తెలిపారు. పోలీసులు ఈ యాత్రపై ఆంక్షలు పెంచడం, అడ్డంకులు కల్పించడంలో అసలు ఉద్దేశం ఏమిటో రాష్ట్ర ప్రజానీకానికి స్పష్టంగా అర్థం అవుతూనే ఉందన్నారు. రోడ్లను దిగ్బంధించి, చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కట్టడి చేయాల్సిన అవసరం ఏమిటి? ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు రైతుల యాత్రను విఫలం చేయడానికే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగుతోందని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## మీడియాపై ఆంక్షలు సరికాదు

### జనసేనపార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

**అమరావతి, (జనస్వరం) :** రాజధాని రైతులు చేప ట్టిన పాదయాత్ర వార్తలను కవర్ చేసేందుకు వెళ్తున్న మీడియా ప్రతినిధులను పోలీసులు అడుగడుగునా అడ్డుకోవడం మీడియా స్వేచ్ఛను హరించడమేన న్నారు. పాదయాత్రకు సంబంధించిన వార్తలు, విజు వల్స్ సేకరించాల్సిన అవసరం లేదని బాధ్యత కలి గిన పోలీసు ఉన్నతాధికారులే చెప్పడం హాస్యాస్పదం గా ఉందన్నారు. మీడియా ఏం చేయాలో కూడా వైసీపీ ప్రభుత్వమే చెబుతూ, పాత్రికేయులను నియం త్రించడం కచ్చితంగా నియంతృత్వ పోకడేనని అన్నారు. ప్రకాశం జిల్లాలో సాగుతున్న రైతుల పాదయాత్రను కవర్ చేసేందుకు వెళ్ళిన మహా టీవీ ఎమ్.డి.. పాత్రికేయుడు వంశీని, పలువురు విలేకర్ల ను పోలీసులు అడ్డుకొని విధులకు ఆటంకం కలిగిం చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పాత్రికేయులపై ఆంక్షలు విధించడం మానుకోవాలన్నారు.

# మృతుడి కుటుంబానికి న్యాయం చేయమంటే కేసులుపెడతారా?

**- జనసేన నాయకులపై కేసులు అప్రజాస్వామికం**

**- జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్**



**అమరావతి, (జనస్వరం) :** విశాఖపట్నంలో రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ కాన్వాయ్ లోని వాహనం ఢీ కొనడంతో గేదెల సూర్యనారాయణ అనే భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందారనే వార్త మనసున్న ప్రతి ఒక్కరినీ కదిలించిందని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. రాష్ట్ర మంత్రి ఆగి ప్రమాదం బారినపడిన వ్యక్తి పరిస్థితి ఏమిటని కనీసం పరామర్శ కూడా చేయకుండా వెళ్లిపోవడం దురదృష్టకరమన్నారు. రెక్కల కష్టం మీద బతికే ఆ కార్మికుడు కుటుంబానికి న్యాయమైన పరిహారం ఇప్పించి, ఆ కుటుంబానికి ఆధారం కల్పించాలనే విషయాన్ని మంత్రికి తెలియచేసేందుకు వెళ్ళిన జనసేన నాయకులను పోలీసుల ద్వారా అడ్డుకొని అక్రమంగా కేసులు నమోదు చేయడం అప్రజాస్వామికమని ఆయన అన్నారు. భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ డా.సందీప్ పంచకర్ల, విశాఖ నార్త్ ఇంచార్జీ పసుపులేటి ఉషాకిరణ్, పార్టీ నాయకులు అప్పారావు, శాబరి శ్రీనివాస్, అమరాపు దుర్గ, కళ, త్రివేణిలను అరెస్టు చేసి, కేసులు నమోదు చేశారని ఆయన తెలిపారు. మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం, అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, పిల్లల చదువుల బాధ్యతను తీసుకోవాలని జనసేన హేతుబద్ధంగా డిమాండ్ చేస్తుందని అన్నారు. న్యాయం చేయమని కోరితే కేసులుపెట్టడం ఏమిటి? బాధిత కుటుంబానికి బాసటగా నిలవడం బాధ్యత కలిగిన పార్టీగా జనసేన విధి ఆయన అన్నారు. మంగళవారం అనంతపురంలో కూడా ఎయిడెడ్ కాలేజీలు, స్కూళ్ళలో చదువుతున్న విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళిన జనసేన నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ఎప్పుడూ బాధితుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. న్యాయం కోసం మాట్లాడే పార్టీ నాయకులను, శ్రేణులను అరెస్టులు, కేసులతో కట్టడి చేయడం భావ్యం కాదని ఆయన తెలియజేశారు.

# జనసేన పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్**

**అమరావతి, (జనస్వరం) :** నెల్లూరు నగర పాలక సంస్థతోపాటు 12 మున్సిపాలిటీలకు ఈ నెల 15వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున అభ్యర్థులు బరిలో నిలిచినట్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. వీటితోపాటు మరికొన్ని పురపాలక, నగర పాలక సంస్థల్లోనూ, ప్రజా పరిషత్తుల్లో వచ్చిన ఉప ఎన్నికల్లో జనసేన పోటీలో నిలిచిందని తెలిపారు. ఒక మార్పు కోసం ఈ పోరాటం. జనసైనికులు పదవుల కోసం కాకుండా సేవచేయడానికే ముందుంటారని విజ్ఞులైన మీకు తెలిసిన విషయమేనన్నారు. అన్ని వేళలా ప్రజల కోసం పని చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడేవారినే ఈ ఎన్నికలలో పోటీ చేయడానికి అవకాశం కల్పించామని తెలిపారు. పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకున్న అభ్యర్థులు పోటీలో నిలిచారన్నారు. స్థానిక సమస్యలపై అవగాహనతో, సామాజిక స్పృహతో పని చేసే వారిని స్థానిక సంస్థల ప్రతినిధులుగా ఎన్నుకొంటే ప్రజా గళం ప్రతిధ్వనిస్తుందన్నారు. జనసేనతో మైత్రి ఉన్న బీజేపీ కొన్ని స్థానాల్లో పోటీ చేస్తోందన్నారు. మన బిడ్డలకు పాతికేళ్ల భవిష్యత్తు కోసం పరితపించే జనసేన అభ్యర్థులకు ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మిత్ర పక్షం బీజేపీ తరపున బరిలో ఉన్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నెల్లూరు కార్పొరేషన్ తోపాటు ఆకివీడు, బుచ్చిరెడ్డి పాళెం, జగ్గయ్యపేట, కొండపల్లి, గురజాల, దాచేపల్లి, కుప్పం, దర్శి, బేతంచర్ల, కమలాపురం, రాజంపేట, పెనుకొండ మున్సిపాలిటీలతో పాటు, విశాఖ, గుంటూరు కార్పొరేషన్లు, రేపల్లె మున్సిపాలిటీల్లో ఉప ఎన్నికలు, పలు జిల్లాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు.

# పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్‌ను తగ్గించాలి

**కదిరి జనసేనపార్టీ ఇంఛార్జ్ భైరవ ప్రసాద్**



**కదిరి, (జనస్వరం) :** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌పై ఐదు రూపాయలు, డీజిల్‌పై పది రూపాయలు పన్నులు తగ్గించింది. దాన్ని దృష్టిలో పెట్టు కుని చాలా రాష్ట్రాలు పెట్రోల్, డీజిల్ పై తమ వాటా పన్నులను తగ్గించాయి. దీని వలన ఆయా రాష్ట్రాల్లో పెట్రోలు, డీజిల్ తక్కువ ధరకే వస్తు న్నందున మిగతా ఉత్పత్తులు, నిత్యావసర సరుకులు తగ్గడానికి ఆస్కారం ఏర్పడిందని కదిరి జనసేన పార్టీ ఇంఛార్జీ భైరవ ప్రసాద్ అన్నారు. కానీ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పెట్రో ఉత్పత్తులపై రాష్ట్ర ప్రభుత్వ వాటా పన్నులను తగ్గించడానికి ఇంత వరకు ఎటువంటి నిర్ణయం తీసు కోలేదన్నారు. అలాగే రోడ్లపై కూడా వందల కోట్ల రూపాయలు పన్ను పేరుతో వసూలు చేయడం జరుగుతోందని తెలిపారు. కానీ ఒక్క కిలో మీటర్ రోడ్డు కూడా వేసిన దాఖలాలు కనిపించలేదని ఎద్దేవ చేశారు. అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలపై ఏమాత్రం ప్రేమ లేదన్నారు. ప్రజా సొమ్ము వివిధ పథకాల పేరుతో దుర్వినియోగం చేయడానికి, అలాగే సలహాదారుల పేరుతో వారికి జీతభత్యాలు చెల్లించడానికి, వారి స్వంత పేపర్లకు ప్రకటనలు ఇవ్వడానికి దుర్వినియోగం చేస్తోందన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు. ఈరోజు చూసుకున్నట్లయితే దక్షిణాది రాష్ట్రాల్లోనే పెట్రో ఉత్పత్తులపై అత్యధిక పన్నులు వసూలు చేస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ కావడమే గమనార్హం.దీన్ని చూస్తూ జనసేన పార్టీ ఉందదని తెలియజేస్తున్నామన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందో తెలియజేస్తామని, అలాగే పెట్రోల్, డీజల్‌పై పన్నులు తగ్గించే వరకు పోరాడతామని కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ తెలియజేశారు.

### ఎస్ఎస్‌బీఎన్ ఎయిడెడ్ కళాశాల ఆందోళనలో

# గాయపడ్డ విద్యార్థినికి పరామర్శ



**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం పట్టణంలో ఎస్ఎస్‌బీఎన్ ఎయిడెడ్ స్కూల్, కాలేజ్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ విద్యార్థులు యజమాన్యాన్ని నిలదీశారు. అందుకు యజమాన్యం పోలీసు వారితో విద్యార్థులపై తీవ్రంగా దాడి చేయించి గాయపరిచారు. విద్యార్థుల్ని పోలీసు వారు అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ సంఘటన తెలిసిన మరుక్షణమే అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్దె జయరాం రెడ్డి, జనసేన నాయకులు కార్యకర్తలతో కలిసి వెళ్ళి, టూ టౌన్ పోలీస్ వారు పోలీస్ స్టేషన్లో అక్రమంగా నిర్బంధించిన విద్యార్థులను విడిపించి, గాయాలు తగిలిన అమ్మాయిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కాలేజ్ యాజమాన్యంతో చర్చించి, ఇంకొక మారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని చెప్పి విద్యార్థులందరికీ మనోధైర్యాన్ని నింపి మీకు జనసేన పార్టీ అండదండగా ఉంటుందని తెలిపారు.

# గుంటూరు కార్పొరేషన్ 6వ వార్డు జనసేనపార్టీ అభ్యర్థిగా దాళ్వాయి భార్గవ్



**గుంటూరు, (జనస్వరం) :** గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి 6వ వార్డ్ ఉప ఎన్నికలో భాగంగా కార్పొరేటర్ అభ్యర్థిగా దాళ్వాయి భార్గవ్‌ని నామినేట్ చేయడం జరిగింది. వారికి జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బీ ఫారం అందజేశారు. ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 6వ వార్డు ఉపఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని జనసేన నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే అభ్యర్థి దాళ్వాయి భార్గవ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్, అలాగే జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు 6వ వార్డ్ ఉప ఎన్నికలో భాగంగా కార్పొరేటర్ అభ్యర్థిగా నన్ను నిలబెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. వార్డులో ఉన్నటువంటి సమస్యలపై పోరాటం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజల ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వడ్రానం మార్కండేయులు, బిట్ర గుంట మల్లిక, పాకనటి రమాదేవి, ఆళ్ల హరి, దార్ల మహేష్, చింత రాజు, ఉప్పు రత్తయ్య, సూదా నాగరాజు, డొంకెన మురళి కృష్ణ, పమిడి పవన్, నెల్లూరు రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల మృతి బాధాకరం

**జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జీ నేమూరి శంకర్ గౌడ్**



**తెలంగాణ, (జనస్వరం) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సింగరేణి ఎస్ఆర్‌పీ 3 బొగ్గు గనిలో మొదటి షిఫ్ట్ నిర్వహిస్తుండగా పైకప్పు కూలి నలుగురు కార్మికులు మృతి చెందారనే వార్త చాలా బాధకి గురి చేసిందని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్ అన్నారు.. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానట్లు తెలిపారు. వారితో పాటు పనిలో ఉన్న మిగతా కార్మికులకి గాయాలయ్యాయి. వారికి వెంటనే మెరుగైన చికిత్స అందించాలని తెలంగాణ జనసేనపార్టీ తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# జనసేన పార్టీలోకి భారీ చేరికలు



**కొత్తవలస, (జనస్వరం) :** విజయనగరం, శృంగవరపుకోట నియోజకవర్గం, కొత్తవలసలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు టి.శివ శంకర్, పాలవలస యశస్వి గారి సమక్షంలో పెది రెడ్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో వైసీపీ నుండి వందమంది కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో వారసత్వ రాజకీయాలతోను, బానిసత్వ రాజకీయాలతోను ప్రజలు బందీలుగా ఉన్నారు. వీటిని ప్రక్షాళన చేసేందుకే జనసేన పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. అలాగే యశస్వి మాట్లాడుతూ ప్రజాసమస్యలపై జనసేన చేసే పోరాటాల దెబ్బకు వైసీపీ దిగొస్తుంది. ఇలా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ద్వారా ఖచ్చితంగా మనమే అధికారంలోకి వస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ కోట జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు వబ్బిన సత్తిబాబు, గొరపల్లి రవికు మార్, గొరపల్లి చినబాబు, వబ్బిన సన్యాసినా యుడు, జిల్లా నాయకులు ఆదాడ మోహన్ రావు, త్యాడ రామకృష్ణారావు (బాలు), పార్లమె ంటరీ కమిటీ సభ్యులు మల్లువలస శ్రీను, నాయకులు నక్కరాజు సతీష్, వబ్బిన సతీష్, తూరిబిల్లి విజయ్ కుమార్, గురజాడ వెంక టేష్, గాలి అప్పారావు, బోని రామ గణేష్ తది తరులు పాల్గొన్నారు.

# ఎయిడెడ్ విద్యా వ్యవస్థను కొనసాగించాలి

- 5 లక్షల పేద సామాన్య మధ్య తరగతి విద్యార్థులకు ఉచిత విద్యకు మంగళంపాడెందుకు ఎయిడెడ్ రద్దు
- నారాయణ చైతన్య సంస్థల దగ్గర 1000 కోట్లు ముడుపులు పుచ్చుకుని ఎయిడెడ్ రద్దుకు సన్నద్ధమైన సీఎం జగన్
- సీఎం జగన్ పాలనలో గుడి మీద - బడులు మీద దాడులు
- 120 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్‌ను కొనసాగించాలి
- జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్



విజయవాడ, (జనస్వరం) : వన్ టౌన్ ఎస్‌కెపివి హిందూ హై స్కూల్ వద్ద ఎయిడెడ్ విద్యావ్యవస్థను కొనసాగించాలని, 120 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎస్‌కెపివివి హిందూ హై స్కూల్ కు ఎయిడెడ్ కొనసాగించాలని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెపివి హిందూ హైస్కూల్ విద్యార్థులు జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్‌కెపివి హిందూ హై స్కూల్ విద్యార్థులు అమ్మ ఒడి వద్దు మా బడి మాకు ముద్దు, ఎయిడెడ్ విద్యా వ్యవస్థను కొనసాగించాలని, సీఎం జగన్ మంచి మామ కాదు ముంచే మామ కంసా మామ అని నినాదించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ ఎయిడెడ్ విద్యా వ్యవస్థను కొనసాగించాలని, జీవో నెంబర్ 42, 50 రద్దు చేయాలని, ఎయిడెడ్ విద్య వ్యవస్థను రద్దు చేయడం వలన రాష్ట్రంలో ఐదు లక్షల మంది పేద సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత విద్యను దూరం చేసే కుట్రలో భాగంతో పాటు లక్షల కోట్ల రూపాయల విలువైన ఈ స్కూల్ కళాశాల స్థలాలు ఆస్తులను బ్యాంకులో తాకట్టు పెట్టి అప్పులు తేవాలని చూస్తున్నారని, నారాయణ చైతన్య విద్యాసంస్థలు ప్రోత్సహించి పేదలకు ఉచిత విద్యను దూరం చేయాలని అందుకు ఈ ప్రైవేటు విద్యాసంస్థల నుంచి వెయ్యి కోట్ల రూపాయలు ముడుపులను సీఎం జగన్ తీసుకున్నారన్నారు. ఎయిడెడ్ పాఠశాలలు రద్దు చేయడం వలన మధ్యాహ్న భోజన పథకం రద్దుతో పాటు జగనన్న స్కూల్ కిట్ ఎన్ఎస్ఎస్ ఎన్సిసి వంటివి ఈ విద్యార్థులకు దూరమవుతాయని, మెగా డీఎస్సీ ఎందుకు నిర్వహించడం లేదన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 700 స్కూల్స్ అండ్ కళాశాల యాజమాన్యం ఎయిడెడ్ కొనసాగించాలని కోరుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ఉద్యమిస్తున్న స్కూల్ పిల్లల పై పోలీసులతో లాఠీచార్జి చేయించడం చాలా దుర్మార్గమని, ఇలాంటి పాలన గనుక ఆపకపోతే పెద్ద ఎత్తున విద్యార్థులు తాడేపల్లి ప్యాలెస్ ను ముట్టడించి జగన్ రెడ్డికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పశ్చిమ నియోజకవర్గంలో 10 వేల మంది విద్యార్థులు ఉచిత విద్యకు దూరమవుతున్న మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ స్పందించడంలేదని, 120 సంవత్సరాల చరిత్ర కలిగిన హిందూ హైస్కూల్ తో పాటు, రాజా హై స్కూల్ తెలప్రోలు బాపనయ్య హై స్కూల్, గుజరాతీ, రాజస్థానీ, ఆర్‌సిఎం, జై కిసాన్ వంటి విద్యా సంస్థలు మూత పడుతున్న మంత్రి మౌనంగా ఉంటే పేద వర్గాలకు తీవ్రమైన అన్యాయం చేయడమేనని, ఇటువంటి పనికిమాలిన అసమర్థ దద్దమ్మ ప్రజాప్రతినిధికి ఎందుకు ఓట్లు వేశామని, పశ్చిమ నియోజకవర్గ ప్రజలు బాధపడుతున్నారని, మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే జగన్ రెడ్డికి పేద ప్రజలు పడే బాధలను ఎయిడెడ్ విద్యావ్యవస్థ మూసివేస్తే ఉచిత విద్యకు దూరం అవుతారని అంశాన్ని తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఎయిడెడ్ విద్యావ్యవస్థను కొనసాగించకపోతే రాబోయే రోజుల్లో ఈ ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థి నాయకులను పోలీస్ వారు నిరసన మధ్యలో అక్రమ అరెస్టులకు ప్రయత్నిస్తే వెంటనే నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ తో పాటు జనసేన పార్టీ నాయకులు అడ్డుకుని తిరిగి వారిని వెనక్కి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు, రాజా నాయుడు, మారుపిళ్ళ చిన్నారావు, ఎస్ కె అజాస్ (పండు), నలిబిల్ల కనకారావు, సిరాం శ్రీనుబాబు, కొరకుల సురేష్, అనంతపురం రాజేష్ రామిశెట్టి మురళి, అఖిల్, దేవ్ కృష్ణ, కార్తీక్ సోమి మహేష్, బండి కోమలి, సిగ్గనమ్ శెట్టి రాము, నాగోతి సాయి, చోక్కర నగేష్, జనసేన నాయకులు వెన్నా శివ శంకర్, సోమనాథం, మోబిన, విజయలక్ష్మి, సౌజన్య, వెంకటరమణ, శనివారపు శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరి చూపు జనసేన వైపు

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి



విజయనగరం, (జనస్వరం) : జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం ఇంచార్జ్ పాలవలస యశస్వి తలపెట్టిన గ్రామ గ్రామాన జనసేన కార్యక్రమాన్ని విజయనగరం నియోజవర్గంలో చెల్లూరు గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే చెల్లూరు గ్రామంలో జనసేన నాయకులు బొబ్బాది చంద్ర నాయుడు ఇంటింటికి జనసేన సిద్ధాంతాలతో కూడిన కరపత్రాలను పంచిపెట్టి అనంతరం గ్రామ గ్రామాన కార్యక్రమంలో భాగంగా పాలవలస యశస్వి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజాసమస్యలను తెలుసుకుంటూ, అర్హులైన కొందరికి ప్రభుత్వ పథకాలు అందని వారి నుంచి వినతులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ వైసీపీ అరాచకాలను ఎండగడుతున్నారని, వారు చెప్పినట్లు చేయకపోతే పెన్షన్లు, ఇల్లులు ఆపేస్తామని బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని, రాష్ట్రంలో ప్రభుత్వంపై ఏ సమస్యలపైనైనా పోరాడడంలో జనసేన పార్టీ చేయడాన్ని చూసి ప్రజలందరి చూపు జనసేన వైపు ఉందని, ప్రజలందరూ భవిష్యత్ లో జనసేన పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొబ్బాది చంద్ర నాయుడు, ఎజ్జాడ సాయి, సత్తిబాబు, స్వామి, నాయుడు, సాయి, మురళి, నాగరాజు, శ్రీను, శ్రావణ్, సూరిబాబు, త్యాడ రామకృష్ణారావు(బాలు) పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జ్ అమానుషం

### చిట్వేలి జనసేన నాయకులు మాదాసు నరసింహ



చిట్వేలు (జనస్వరం) : అనంతపురంలోని ఎస్ఎస్‌బీఎన్ ఎయిడెడ్ కళాశాలలు, పాఠశాలల విలీనాన్ని వ్యతిరేకిస్తూ శాంతియుత నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీ అమానుషమని మాదాసు నరసింహ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురంలో శతాబ్దాల చరిత్ర ఉన్న ఎస్ఎస్‌బీఎన్ కళాశాలను ఎయిడెడ్ గానే కొనసాగించాలని విద్యార్థులు చేస్తున్న ఆందోళనను పోలీసుల ద్వారా ఆపాలని చూడడం అప్రజాస్వామికమని, ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీలు ఝుళిపించి భయభ్రాంతులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక విద్యార్థి జయలక్ష్మి తలకు బలమైన గాయమైందంటే ఆ కళాశాల ప్రాంగణంలో ఎలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి అర్థమవుతుందన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదనను పరిగణనలోకి తీసుకోకుండా ఈ అంశాన్ని ఒక శాంతిభద్రతల సమస్యగా మార్చా లి. ఎందరో దాతలు విద్య అభివృద్ధి కోసం ఆస్తులు దానం చేసి పేదలకు విద్యను చేరువ చేశారని మా దాస్ నరసింహ పేర్కొన్నారు. అలాగే సీఎం జగన్ అనాలోచిత చర్యల వల్ల ఎంతో చరిత్ర ఉన్న పాఠశాలలు, కాలేజీ లు విద్యార్థులకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని మాదాసు నరసింహ పేర్కొన్నారు.

## గుంతకల్లులో దళిత నాయకుల విగ్రహాలకు పాలాభిషేకం

గుంతకల్లు, (జనస్వరం) : కాల గర్భంలో కలిసి పోయినా దళిత మాణి క్యం, మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యని పైకి తీసి ఆయన గొప్పతనాన్ని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమాజానికి మరోసారి చాటి చెప్పారు. దామోదరం సంజీవయ్య ఇంటిని స్మారక చిహ్నంగా తీర్చిదిద్దడానికి కోటి రూపాయలు విరాళం ప్రకటించడమే కాక ఆయన పేరును ఆయన పుట్టిన కర్నూలు జిల్లాకు పెట్టాలని తద్వారా దామోదర సంజీవయ్య జిల్లాగా మార్పు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని హర్షి స్తూ రాష్ట్రంలోని దళితులందరి ఆత్మగౌరవం కోసం నిలబడిన పవన్ కళ్యాణ్‌కి యావత్ దళిత జాతి రుణపడి ఉంటుందని తెలియజేస్తూ గుం తకల్ జనసేన పార్టీ బెంజ్ కొట్టాల అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ప్రముఖ దళిత నాయకులు అందరికీ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మానికి



ముఖ్యఅతిథిగా హాజరైన అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఎంతో నీతి, నిజాయితీతో జీవించారు ఆయన ముఖ్యమంత్రి అయినా తరువాత వారి మాతృశ్రీకి ఖర్చులకు గాను 100 రూపాయలు ఇస్తే, ఆ పుణ్యస్త్రీ ఊర్లో, రాష్ట్రంలో ఉన్న తల్లులందరికీ ఎవరు 100 రూపాయలు ఇస్తారని చెబితే ఆ క్షణంలో మెదిలిన ఆలోచనే వృద్ధాప్య పెన్షన్ పథకం, ఆయన రెండు సంవత్సరాల పరిపాలనా కాలంలో 6 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని బడుగు బలహీన వర్గాల వారికి పంపిణీ చేసిన దార్శ నికుడు మరియు వంశధార, వరదరాజుల, గాజులదిన్నె, పులిచింతల ప్రాజెక్టుల సృష్టికర్త. ప్రతి జిల్లాలోనూ పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేసిన ప్రథముడు దామోదరం సంజీవయ్య వారి స్ఫూర్తితో భవిష్యత్తు ప్రజా ప్రభుత్వంలో పేదలను పరిపాలకులుగా చేయాలన్నా పవన్ కళ్యాణ్ సంకల్పం నెరవేరాలని ప్రజలందరూ ఇటువంటి నాయకుడిని బల పరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బెంజ్ కొట్టాల అంబేద్కర్ యూత్ పామయ్య, రమేష్ రాజ్, రామకృష్ణ, మంజు జనసైనికులు, నాయకులు పురుషోత్తం, పాండు కుమార్, సుబ్బయ్య, ఎస్ కృష్ణ, హేని పాల్, గాజుల రాఘవేంద్ర, శ్రీనివాసులు, అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "విద్యార్థులపై లాఠీ ఛార్జ్' విషయంలో ప్రభుత్వం జ్యూడిషియల్ విచారణ జరిపించాలి

### జనసేన నాయకులు డిమాండ్



**గుంటూరు (జనస్వరం) :** ట్రూఅప్ విద్యుత్ చార్జీలు తగ్గించాలని, అమరావతి ఉద్యమకారుల పాదయాత్రకు ప్రభుత్వం సహకరించాలని, ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో జరిగిన లాఠీ ఛార్జ్ విషయంలో వైసీపీ ప్రభుత్వం జ్యూడిషియల్ విచారణ జరిపించాలని గుంటూరు జిల్లా జనసేన నాయకులు లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతుంది. అనంతపురంలో ఎస్ఎస్‌బీఎన్ కళాశాల విద్యార్థులు ప్రైవేటైజెషన్ కు వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తే అమానుషంగా లాఠీఛార్జ్ చేసారు. దీనివల్ల చదువుకోవాల్సిన విద్యార్థుల పై ప్రభావం పడుతుంది. వైసీపీకి ఎలక్షన్ కి వెళ్లే దమ్ము లేక, ప్రజల దగ్గర మొహం చూపించుకోలేక దౌర్జన్యంగా నామినేషన్స్ విత్ డ్రా చేపించి ఏకగ్రీవం చేసుకుంటుంది. వైసీపీ పోలీసుల అండ లేకుండా ప్రత్యక్షంగా స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి దిగితే చిత్తూ చిత్తూ ఓడిపోవడం ఖాయమన్నారు. అనంతపురం ఘటన విషయంలో విద్య శాఖ మంత్రి సురేష్ విద్యార్థులపై తప్పుని మోపారు. దీని బట్టి అర్థం అవుతుంది. రాష్ట్రంలో పాలన ఎంత దారుణంగా ఉందో.. విద్యార్థులపై దాడిని రాష్ట్రం మొత్తం చూసింది అయినా కూడా వైసీపీ వ్యక్తులు అబద్దపు ప్రచారానికి సిద్ధం అవుతున్నారు. దీని బట్టే తెలుస్తుంది వాళ్ళ స్థాయి ఏ విధంగా దిగజారిపోయిందో. ప్రభుత్వాన్ని నడపలేక ప్రభుత్వ భూములు అమ్మి జీతాలు ఇస్తున్నామని చెప్పే సిగ్గుమాలిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పదే-పదే ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వానికి చెప్తున్నారు. పాలన రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం చేయాలి తప్పితే మీ వైసీపీ వ్యక్తుల జేబులు నింపుకోడానికి కాదు. అయినా మీలో మార్పు లేదు. ఇలాగే ఉంటే మిమ్మల్ని రాబోయే ఎన్నికల్లో దగ్గరుండి మిమ్మల్ని ఇంటికి పంపుతామన్నారు. జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రచారంలో ఇష్టానుసారంగా ధరలు తాగిస్తామని హామీలు ఇచ్చారు. కానీ నేడు ప్రతి దాని మీద రేట్లు పెరిగిపోయాయి. తన శాఖ ఏంటో కూడా తెలియని ఒక మంత్రి.. బూతుల మంత్రిగా పేరున్న వ్యక్తి కోడలి నాని పదే-పదే జనసేనాని మీద అర్థం లేకుండా విమర్శలు చేస్తే గుడివాడ వచ్చి మీకు బుద్ధి చెప్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ఎవరిని ప్రశ్నించాలి? పేరుకి 151 మంది ఉన్నారు కానీ ఎవరికి ఏమి తెలీదు. మిమ్మల్ని అడగక ఎవరిని అడగాలి? మీ మంత్రులు నిన్న స్టేట్మెంట్ లు ఇస్తున్నారు. రాష్ట్రాన్ని గరిష్టంలో ఉంచుతామని.. నిజమే ధరలన్నీ గరిష్ఠంగానే ఉన్నాయన్నారు. సిమెంట్, పేపర్ల వ్యాపారంతో మీ వైసీపీ వ్యక్తులు గరిష్ఠంగానే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించాలి

### కువైట్ జనసేన నాయకులు

**కువైట్ (జనస్వరం) :** పెట్రోల్, డీజిల్ ధరలకు సంబంధించిన విషయమై కువైట్ జనసేన పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కువైట్ గల్ఫ్ సేన జనసేన నాయకులు కాంచన శ్రీకాంత్ పగడాల, పగడాల అంజన్ కుమార్ మాట్లాడుతూ పెట్రోలు, డీజిల్ ధరల విషయంలో ప్రజలు పడుతున్న బాధలను గుర్తించిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెట్రోలుపై రూ.5 డీజిల్ పై రూ.10లు తగ్గించిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం అనుసరించిన బాటనే అనుసరిస్తూ అస్సాం, త్రిపుర, కర్ణాటక, మణిపూర్ అనుసరించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం ఎంతో శోచనీయమన్నారు. అంతేకాకుండా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా, మన రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు సెస్ పేరుతో సుమారు ఐదు వందల కోట్ల రూపాయలు భారాన్ని ప్రజలపై మోపడం జరిగింది. ఇప్పటికైనా మిగిలిన రాష్ట్రాల బాటలోనే ప్రజలపై పడుతున్న భారాన్ని గుర్తించి అన్ని రాష్ట్ర మన రాష్ట్రం కూడా పెట్రోలు, డీజిల్‌పై పన్నులు మణిపూర్, గుజరాత్, గోవా తదితర రాష్ట్రాలు ఏడు రూపాయల వం తున, ఒరిస్సా మూడు రూపాయల వంతున తమ రాష్ట్ర ప్రభుత్వ వాటా గా తగ్గించారు.. మన రాష్ట్ర ప్రభుత్వం తగ్గిస్తూ ప్రజలకు ఊరటనిచ్చే నిర్ణయం తీసుకోవాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నా మన్నారు. లేనిపక్షంలో పెట్రోలు, డీజిల్‌పై రాష్ట్ర ప్రభుత్వం పన్ను తగ్గించే వరకు ప్రజల పక్షాన జనసేన పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.



# జనసేన పార్టీలోకి భారీగా వలసలు



**పిఠాపురం, (జనస్వరం) :** తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు పట్నంలో పిఠాపురం జనసేన పార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి ఆధ్వర్యంలో గొల్లప్రోలు పట్నంలో వినుకొండ అమ్మాజీ, పేకేటిబాబి, అనంతపల్లి, మేరీ, అరకుశ్రీనివాస్, మరదలా శ్రీనివాస్, గొల్లప్రోలుపట్నం జనసైనికుల కృషి ఫలితంగా 100మందికి జనసేన పార్టీ కండువాలు కప్పి ఇంఛార్జ్ 'మాకినీడి శేషుకుమారి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాకినిడు శేషుకుమారి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలుకు, ఆదర్శాలకు అనుకూలంగా మేము సైతం అని మీ బాటలో అడుగు వేస్తా మని నాయకులు, యువకులు ముందుకు రావ డం జరిగింది. ఇలాగే మన జనసైనికులు ప్రతి ఒక్కరు పనిచేసి జనసేన పార్టీకి బలంగా నిలబడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా సుమారు 60 మంది అక్క చెల్లెమ్మలు, 40 మంది అన్నదమ్ములు యువకు లు సుమారుగా 100మందికి జనసేన పార్టీ కండువాలు వేసి పిఠాపురం ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి ఆహ్వానించారు. జనసేన అధ్య క్షులు పవన్ కళ్యాణ్ వెంట నడుస్తామని ముం దుకు రావడం చాలా ఆనందంగా ఉందని రాను రాను పిఠాపురం నియోజకవర్గంలో వీర మహిళలు సంఖ్య పెరుగుతుందని తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరూ జనసేన పార్టీని కోరుకుంటున్నారని ప్రజలు ఈ వీరమహిళలలే ఉదాహరణ అని అన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో జనసేన జెండా ఎగరవేయడం ఖాయమని అలాగే మీకు ఏ కష్టం ఉన్న ఒక మీ ఇంటి ఆడపడుచులా మీకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ నా భర్త డాక్టర్ మాకినీడి వీర ప్రసాద్ వారి 'సేవల తో అందిస్తామని భరోసా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మొగిలి అప్పారావు, కీర్తిచంటి, వినుకొండ అమ్మాజీ, చిన్నగాంధం నవీన్, చిన్నగాంధం శిరీష, ఎం. శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్, డి.బంగారం, డి.బుజ్జి, వి.రమణ, ఏ.వెంకటేశ్వర రావు, ఏ.కళ్యాణ్ శివ, ఏ. మారి, ఎం అప్పల కొండ, జి.నాగమణి, పి.వరలక్ష్మి, వి.దేవి, రామిశెట్టీ సూరిబాబు, గంజి గోవిందు, కొండపల్లి శివ, కంద సోమరాజు, వాకపల్లి సూర్య ప్రకాష్, కొండపల్లి శివ, జనసైనికులు నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 50ను రద్దు చేయాలి

### అరకు జనసేనపార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు



**అరకు వేలి, (జనస్వరం) :** ఏపీలో ఎయిడెడ్ విద్యా సంస్థలపై ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని దశాబ్దాల తరబడి విద్యనందించిన ఎన్నో ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు మూతపడుతున్నాయని జనసేనపార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విశాఖలోని సిక్రెడ్ హార్ట్ స్కూల్, ప్రకాశం జిల్లాలోని సీఎస్ఆర్ శర్మ కళాశాల, నెల్లూరుకు తలమానికంగా పేరున్న వీఆర్ హైస్కూల్‌తోపాటు ఎయి డెడ్ విద్యాలయాల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఎయిడెడ్ విద్యా సంస్థలపై ప్రభుత్వం తెచ్చిన జీవోకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేస్తున్న ఆందోళనలపై అన్యా యంగా పోలీసుల అత్యుత్సాహంతో లాఠీఛార్జిలు చేసి మహిళలపై దాడిలు చేయడం దుర్మార్గమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎయిడెడ్ విద్యా సంస్థ ల నూతన విధానాన్ని జీవో నెంబర్ 50ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# పల్లెల్లో విద్యార్థుల కోసం బస్సులు ఆపాలి

### అధికారులకు వినతిపత్రాన్ని అందించిన జనసేన భగత్ సింగ్ విద్యార్థులు



**శ్రీకాకుళం, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లాలో అదపాక, అల్లినగరం, బుడుమురు జంక్షన్‌లో పల్లె వెలుగులు బస్సులు ఆపడం లేదని కొంత మంది విద్యార్థులు కాకర్ల. బాబాజీకి తెలియజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పంచకర్ల సందీప్ స్ఫూర్తితో వినీల్ విశ్వం భరదత్ ప్రతిపాదనతో ఆర్టీసీ డిపో సీఐ రమేష్‌కి లేఖ ద్వారా శ్రీకాకు ళం జిల్లా భగత్ సింగ్ స్టూడెంట్స్ యూనియన్ సభ్యుడు కాకర్ల బాబా జీ వివరించారు. అలాగే స్పెషల్ బస్సు లు విద్యార్థుల కొరకు నడిపిం చాలని కోరారు. సీఐ రమేష్ మాట్లాడుతూ పల్లె వెలుగు బస్సు అర్టీసీ డ్రైవర్‌తో మాట్లాడి తప్పకుండా ఆయా జంక్షన్‌లో నిలబడమని చెపు తానని తెలియజేశారు. ఏ పల్లె వెలుగు బస్సు అయినా నిలపకపోతే తమకు మెసేజ్ ద్వారా తెలియజేయాలని కోరారు. స్పెషల్ బస్సు గురి ంచి అధికారులతో మాట్లాడుతామన్నారు. శ్రీకాకుళం జిల్లా భగత్ సింగ్ యూనియన్ సభ్యులు అందరూ కలిసి డిపో సీఎం రమేష్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 8మంది భగత్ సింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# మత్స్యకార గ్రామాల్లో జనసేన పార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి పర్యటన



**పిఠాపురం, (జనస్వరం) :** యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ పర్యటనలో భాగంగా పిఠాపురం జనసేన పార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషు కుమారి మత్స్యకార సోదరుల గ్రామాలకు వెల్లి కోతకు గురవుతున్న ఇళ్లు, వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అక్కడున్న ప్రజలు పడుతున్న ఇబ్బందులను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళతానని తెలియజేసారు. జనసేన పార్టీ ఎప్పుడు ప్రజల కష్టాలలో అండగా ఉంటుందని జన సేన పార్టీ సిద్ధాంతాలు వారికి తెలియజేశారు. త్వరలోనే మీ సమస్య లపై పూర్తి వివరాలు సేకరించి మీకు న్యాయం జరిగే విధంగా జన సేన పార్టీ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి చీకట్ల శ్యామ్ కుమార్, వంకా కొండబాబు, సూరాడా శ్రీను, మేరుగు ఇశ్రయేలు, మైలపల్లి దావీదు, మైలపల్లి జగ న్నాథం, బడే మసేను, వంకా జాన్, రాసిపిల్లి నాగేశ్వరరావు, కొవ్విరి రాజారావు, చింతకాయల జగన్నాథం, కంబాల గోవిందు, మోస ఎల్లాజీ, ఉమ్మిడి ఫిలిప్, సోదే రాము, కొనడా సింహాద్రి, గంటా మహే ష్, సోదే సత్తిబాబు, కోడా బాలు, రాచపల్లి శివ, సోదే శ్రీను, దుర్గా ప్రసాద్, సూరాడ ప్రతాప్, అంజి, శివ, అజయ్, మణికంఠ, రాజు, హేమ, రవి, నాని, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న జనసేన కార్యకర్తకు ఆర్థిక సాయం



**అవనిగడ్డ, (జనస్వరం) :** కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం అవనిగడ్డ మండలం రామచంద్రపురం గ్రామంలో ఉంటున్న, జనసేన ఆవిర్భావం నుండి ఇప్పటివరకు మనతోనే ఉంటున్న జనసైనికుడు మత్తి సుబ్రహ్మణ్యం కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకొని హాస్పిటల్ ఉండి వైద్యం చేయించుకున్న విషయం అందరికీ తెలిసిందే. మళ్ళీ ఇప్పుడు ఇతనికి రెండవసారి ఇబ్బంది వచ్చి హాస్పిటల్ లో చేరటం జరిగింది. మొదటి సారి సుమారు 5 లక్షలు ఖర్చు అయినది. ఎన్ని జరిగిన ఏ రోజు హెల్ప్ ఆశించే వాడు కాదు. మరల ఇప్పుడు మరల ఆపరేషన్ చెయ్యవలసి వచ్చినది. అయితే జనసేన నాయకులు, జనసైనికులు సుబ్రహ్మణ్యం ఆరోగ్య పరిస్థితి గమనించి 55,000 వేల రూపాయలు సహాయం చెయ్యటం జరిగింది. ఈరోజు జనసేన పార్టీ కుటుంబం హాజరు అయ్యి సుబ్రహ్మణ్యం ఇంటీ దగ్గరికి వెళ్ళి అతని ఆరోగ్య విషయాలు తెలుసుకొని ఆర్థిక సహాయం చేయటం జరిగింది. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో, జిల్లా అధ్యక్షులు బండి రెడ్డి రామ్ చూచనలు ప్రకారం జనసైనికుడుకు అండగా నిలవటం జరిగింది. సుబ్రహ్మణ్యం ఆరోగ్య విషయంలో నాయకులు, జనసైనికులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన వారికి పేరు పేరునా అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ ద్వారా ధన్యవాదములు తేలుపుతున్నాము. సుబ్రహ్మణ్యం ఆరోగ్యం విషయంలో మేము అందరం అండగా ఉండి అతనికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటాం. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాయపూడి వేణుగోపాల్ రావు, సిద్దినేని అశోక్ నాయడు, జిల్లా ఉప కార్యదర్శి షరీఫ్, ఎంపీటీసీ భాను, రామచంద్రపురం వార్డ్ నెంబర్ సాయి, జనసేన పార్టీ మహిళ నాయకురాలు అర్జా రాధిక, జనసేన నాయకులు మడమల రంజిత్ కుమార్, విమల్ కృష్ణా, తోట మురళి కృష్ణా, పసుపులేటి రవి కుమార్, బొందాలపాటి ప్రసాద్, పప్పుశెట్టి శ్రీనివాస్ రావు, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో విద్యార్థులపై లాఠీ ఛార్జి చేయడాన్ని సమంజసం కాదు



జనసేనపార్టీ ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి

**కాకినాడ, (జనస్వరం) :** ఎయిడెడ్ విద్యాసంస్థలకు ఎయిడ్ కొనసాగిం చాలని ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన లాఠీ ఛార్జ్‌ను తూర్పుగోదావరి జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి తీవ్రంగా ఖండించారు. అలాగే లాఠీఛార్జ్ లో గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. సుంకర కృష్ణవేణి, జనసేన పార్టీ వార్డ్ మెంబర్ మలి రెడ్డి బుచ్చి రాజు, జనసైనికులు సతీష్ కుమార్, శ్రీనివాస్ మాట్లాడుతూ వారికి ధైర్యంగా ఉండమని భరోసా కల్పించి, వారికి తోడుగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో తీసుకొస్తున్న మార్పులు సామాన్య కుటుంబాల విద్యార్థులను చదువుకు దూరం చేసే విధంగా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కాలంలో విద్యార్థులపై ప్రభుత్వం పోలీసులతో దాడి చేయించడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేసారు. చదువు కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులను, వారి కుటుంబాలను పోలీసులతో భయభ్రాంతులకు గురి చేయించడం మానుకోవాలన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ.రాజా ఇతర నాయకులు,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ కుటిల రాజకీయాలు వీడాలి




జనసేనపార్టీ కార్పొరేటర్ బీశెట్టి వసంతలక్ష్మి

**విశాఖపట్నం, (జనస్వరం) :** విశాఖపట్నం 31వ వార్డులో వైసీపీ అభ్యర్థిని నిలబెట్టడంపై జీవీఎంసీ 38వవార్డు జనసేనపార్టీ కార్పొరేటర్ బీశెట్టి 'వసంత లక్ష్మి అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం డాబాగార్డెన్స్ వీజేయఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వైసీపీ నమ్మక ద్రోహానికి పాల్పడుతూ 31వ వార్డులో అక్రమ పద్దతిలో అభ్యర్థిని నిలబెట్టిందని, వైసీపీ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా బిపిన్ కుమార్ జైన్ ఉన్నట్టు ఆర్వో ప్రకటించారని, దీనికి సంబంధించి ముగ్గురు అభ్యర్థుల పేర్లు వారికి కేటాయించిన గుర్తులతో పాటు నోటీసు బోర్డులో ఆర్వో ఫారం 06ను అతికించారన్నారు. మళ్ళీ గంటల వ్యవధిలోనే స్వతంత్ర అభ్యర్థి బిపిన్ కుమార్ జైన్‌ను వైసీపీ అభ్యర్థిగా ప్రకటించి అతనికి ఫ్యాన్ గుర్తు కేటాయించటం దారుణమని మండిపడ్డారు. దీనితో వైసీపీ నిజస్వరూపం తేలిందని పేర్కొన్నారు. దీనిపై జీవీఎంసీ కమిషనర్ కు పిర్యాదు చేస్తామన్నారు. వార్డులోని సమస్యల పరిష్కారానికి ఈ నెల 15న జరిగే ఉప ఎన్నికలో జనసేనపార్టీ కార్పొరేటర్ అభ్యర్థి చెరకం పార్వతిని 31వ వార్డు కార్పొరేటర్‌గా గెలిపించవలసినదిగా కోరారు.

ఈ మీడీయా సమావేశంలో 31వ వార్డు జనసేనపార్టీ కార్పొరేటర్ అభ్యర్థి చెరకం పార్వతి, పార్టీ దక్షణ నియెజవర్గం ముఖ్య నాయకులు గోపికృష్ణ, మూగి శ్రీనివాసరావు, శివప్రసాద్, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - **9642067900**

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl